RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440


తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి01 పేజీలు08 శనివారం14 జూన్2025

# మోదీ ఎమోషనల్ ట్వీట్!



మన సాక్షి గొంతుక డెస్క్ బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ మరణించడంపై ప్రధాని మోదీ తీవ్ర ఆవేదనకు గురయ్యారు. శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు. రూపానీతో తనకున్న అనుబంధాన్ని ప్రధానీ మోదీ గుర్తుచేసుకున్నారు. విజయ్‌భాయ్ లేరంటే నమ్మలేకపోతున్నానని భావోద్వేగానికి గురయ్యారు. విజయ్‌భాయ్‌తో తనకు ఎన్నో ఏళ్ల అనుభందం ఉందని.. ఇద్దరం కలిసి ఎన్నో క్లిష్ట పరిస్తితులను ఎదుర్కొన్నామని తెలిపారు. విజయ్ భాయ్ అత్యంత నిరాడంబరమైన, సౌమ్య స్వభావం కలిగిన వ్యక్తని, ఆయన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండేవారని ప్రధాని ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# రిజిస్ట్రేషన్ ధరల పెంపు



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా స్థిరాస్తి మార్కెట్ విలువలను సమీక్షించేందుకు సన్నాహాలు చేస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మరియు రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) మధ్య భాగాలలో భూముల మార్కెట్ విలువలు గణనీయంగా పెరిగాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆయా ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ధరలను తిరిగి నిర్ణయించాలనే దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, త్వరలో కొత్త మార్గదర్శక విలువలు అమలులోకి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులు పలు మండలాల్లో స్థలాల మార్కెట్ ధరకట్టను సమీక్షించేందుకు ఫీల్డ్ పరిశీలనలు ప్రారంభించారు. ప్రత్యేకించి అపార్ట్‌మెంట్ల ధరల విషయంలో సుమారు 30 శాతం మేర పెంపు ఉండే సూచనలు ఉన్నాయి. ఇక ఓపెన్ ప్లాట్ల విషయంలో మాత్రం పెంపు శాతం వందకు పైగా ఉండొచ్చని సమాచారం.



# ఎల్లో అలర్ట్ జారీ

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు విస్తరించడంతో రాగల ఏడు రోజుల పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హైదరాబాద్ కేంద్రం శాస్త్రవేత్త ఎ ధర్మరాజు 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు. శుక్రవారం నుంచి జూన్ నెల 19వతేదీ వరకు రాష్ట్రంలో పలు చోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆయన వెల్లడించారు. ఉత్తర ఆంధ్ర కోస్తా తీరం సమీపంలోని దక్షిణ ఒడిస్సా ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని ఆయన తెలిపారు. నైరుతి రుతపవనాలు చురుకుగా కదులుతుండటంతో దీని ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయని అధికారులు పేర్కొన్నారు.

# కొత్తగా 571 స్కూల్స్



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు మరో గుడ్ న్యూస్ తెలిపింది. రాష్ట్రంలో భారీగా కొత్త ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి) ప్రకటించారు. పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి గారు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడానికి అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంతో రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని చెప్పారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# తొలి అడుగు విజయ యాత్ర




మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఈనెల 23 నుంచి నెల రోజులపాటు ఇంటింటికీ 'తొలి అడుగు' విజయ యాత్ర కార్యక్రమం నిర్వహించబోతోంది. ఈ నేపథ్యంలో టీడీపీ సంస్థాగత కమిటీలు త్వరగా పూర్తి చేయాలని..పార్టీ కోసం పని చేసేవారికి చోటు కల్పించాలని నాయకులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జులైలో పార్టీ నేతలు, కార్యకర్తలకు నాయకత్వ శిక్షణా శిబిరాలు నిర్వహించాలని తలపెట్టారు. ఇకపై ఎమ్మెల్యేలు ప్రతి రోజూ పార్టీకి కొంత సమయం కేటాయించాలని టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశించారు.




# 24గంటల టైం ఇస్తున్నా.. దమ్ముంటే నిరూపించండి

మన సాక్షి గొంతుక డెస్క్ తల్లికివందనం పథకంపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలను ఖండించారు మంత్రి నారా లోకేష్. ఈ పథకం ద్వారా 13వేలు ఇస్తూ, 2వేలు తన అకౌంట్ లో జమ అయినట్లు ఆధారాలు ఉంటే చూపించాలని వైసీపీకి సవాల్ విసిరారు. 24 గంటల సమయం ఇస్తున్నా%౫% నా ఖాతాలో 2వేలు పడినట్టు నిరూపించాలి లేదంటే , ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లోకేష్. అలా చేయకుంటే న్యాయపోరాటం చేస్తానని హెచ్చరించారు. గతంలోలాగా అసత్య ఆరోపణలపై మౌనంగా ఉండే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.



# విచారణకు వస్తా..

మన సాక్షి గొంతుక డెస్క్ ఏసీబీ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఫార్ములా–ఈ కేసులో ఈనెల 16న ఏసీబీ విచారణకు సహకరిస్తానని తెలిపారు. "బాధ్యత గల పౌరుడిగా విచారణకు హాజరవుతా. పాలన చేతకాక ప్రజల దృష్టి మళ్లించే యత్నం ఇది. ఓటుకు నోటు కేసులో సీఎంను కూడా ఏసీబీ విచారిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసురుతున్నా. ఇద్దరం ఏసీబీ విచారణ ఎదుర్కొంటున్నాం.

# రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి కి పుష్పగుచ్చాం ఇచ్చి స్వాగతం



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 13 (మన సాక్షి గొంతుక)జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగే సీడ్ పత్తి రైతుల సమావేశానికి విచ్చేసినరైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి,వ్యవసాయ కమీషన్ మెంబర్ భవానిరెడ్డి లకు ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ లతో కలిసి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పుష్పగుచ్చాం ఇచ్చి, శాలువా కప్పి పుటాన్ పల్లి స్టేజి వద్ద స్వాగతం పలికారు..అనంతరం కమీషన్ సభ్యులతో కలిసి పూటాన్ పల్లి గ్రామ శివారులో పత్తి పొలాలను సందర్శించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు... ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు..



## బుద్ధారం గ్రామ మాజీ సర్పంచ్ పలుస కృష్ణయ్య...

సోదరుడు నాగయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు,

జిల్లా ఘనాపూర్ మండల్ జూన్ 13 (మన సాక్షి గొంతుక): వనపర్తి జిల్లాగోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పలుస కృష్ణయ్య గౌడ్ సోదరుడు కీ" శే. పలుస నాగయ్య గౌడ్ అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకొని బుద్ధారంలోని వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి గారి వెంట మండల పార్టీ అధ్యక్షులు బాలరాజ్ నాయ కులు మాజీ వైస్ ఎంపీపీ చంద్ర శేఖర్, శ్రీనివాస్,బాల్ రెడ్డి, మన్యం నాయక్,బిళ్ళకంటిరాజు ,యస్.శ్రావణ్కుమార్,ఆర్.వెంకటయ్య,లచ్చ గౌడ్, ఓంకార్, శేఖర్, పుల్యా నాయక్, రాందాస్,తోళ్ళ రవి, సోడె వెంకటయ్య, విజయ్ గౌడ్,గోపాల్, మల్లెల రాజు,విష్ణు,వెంకటేష్,జాంప్ల తదితరులు ఉన్నారు.



## వనపర్తి జిల్లా కేంద్రం లో

ఖిల్లా గణపూర్ మండల్ ( మన సాక్షి గొంతు క జూన్ 13శ్రీరంగా పూర్ మండలం తాటి పాముల గ్రామం లో ముద్ర కోళ్ల ఈశ్వర్ యాదవ్ నూతన గృహ ప్రవేశ నికి,ముగ్గురు కుమారుల పుట్టు పంచె కార్యక్రమానికి హాజరై ఈశ్వర్ యాదవ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, ముగ్గురు చిన్నారుల ను ఆశీర్వదించిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు దాడి యోగా నంద రెడ్డి బూ జల సుధాకర్ ఆడే ము పెద్ద వెంకటయ్య

## భర్తను కలిసేందుకు వెళ్తూ కానరాని లోకాలకు



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 13 (మన సాక్షి గొంతుక)అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో రాజస్థాన్ లోని అరాబా గ్రామానికి చెందిన 20 ఏళ్ల ఖుష్బూ రాజ్ పురోహిత్ మరణించారు. ఆమె భర్త మన్ఫూల్ సింగ్ లండన్ లో డాక్టర్ గా పనిచేస్తున్నారు. వీరికి ఈ ఏడాది జనవరిలో వివాహం జరిగింది. పెళ్లైన వెంటనే భర్త లండన్ వెళ్లిపోయాడు. ఇటీవల ఆమెకు వీసా రావడంతో భర్తను కలిసేందుకు ఎయిర్ ఇండియా విమానంలో అక్కడికి బయల్దేరారు. అంతలోనే విధి చిన్న చూపు చూడడంతో ఆమె ప్రాణాలు కోల్పోయారు.



## ప్రాథమిక పాఠశాల నందు అక్షర అభ్యాసం.

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 13 (మన సాక్షి గొంతుక) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల్ పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో నేడు ప్రాథమిక పాఠశాల నందు ఒకటవ తరగతిలో జాయిన్ అయినవారికి అక్షర అభ్యాసం పిల్లలకు నిర్వహిస్తూ.. పిల్లలకు స్కూల్ అంటే దేవాలయం అన్నారు.అలాగే పిల్లలను ఇప్పటినుండే అలవడిక నేర్పేది ఒక విద్య మాత్రమే అన్నారు.అనంతరం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నల్లన్న సారు మాట్లాడుతూ.. ఒకటవ తరగతి పిల్లలకు మూర్తిమత్వ భావాలు నేర్పేది మా గురువులపైనే ఉంటుంది అన్నారు.అదేవిధంగా బుచ్చన్న సారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కూడా అక్షర అభ్యాసం అనేది జరగడం పిల్లలకు సృజనాత్మకత అనేది పెరుగుతుంది అన్నారు. అంగన్వాడి సెంటర్లలో చిన్న శిశువులకు అలవాడిగా మూర్తిమత్వ భావాలు అలవాడి చేశాం అంగన్వాడీ టీచర్లు అన్నారు. మరియు అక్షర అభ్యాస కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లన్న, బుచ్చన్న సారు,అరుణకుమారి, అంగన్వాడీ టీచర్లు వెంకటేశ్వరమ్మ, సువర్ణమ్మ, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాదం కన్నీరు పెట్టించింది

కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్...జి విజయ్ కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 13 హైదరాబాద్ గుజరాత్ అహ్మదాబాద్ లో గురువారం జరిగిన గోర విమాన ప్రమాదం దిగ్భ్రాంతి కి గురి చేసిందని తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి కేటీఆర్ యువసేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ అన్నారు.ప్రమాదం లో మరణించిన మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు భగవంతుడు శక్తి ప్రసాదించాలని కోరుతున్నాను. అని ఆయన అన్నారు.ప్రమాదం లో 169 మంది భారతీయులు, 53 మంది ఇంగ్లాండ్ పౌరులు, 7 మంది పోర్చుగల్ పౌరులు, 1 కెనడియన్ పౌరుడు, 12 మంది విమాన సిబ్బంది మృతి చెందారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన ఘటన పై కేద్రం తక్షణమే చర్యలు తీసుకొని బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలనీ జి విజయకుమార్ కోరారు.

## జోగులాంబ గద్వాల జిల్లా ఆర్టీవో అధికారుల ఆకస్మిక తనిఖీలు..




గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయ్ భాస్కర్ జూన్ 13 (మన సాక్షి గొంతుక)అలంపూరు శాంతినగర్ గద్వాల ప్రాంతాలలో... స్కూల్ బస్సుల పై ఆర్టీవో అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు .. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు.. ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులలో విద్యార్థులను చేరవేస్తున్నారనే ముందస్తు విద్యార్థుల దృష్టిని ఉంచుకొని అధికారులు ఏకకాలంలో తనిఖీలు నిర్వహించిఫిట్నెస్ లేని మూడు బస్సులను సీజ్ చేశామని ఆర్టీవో వెంకటేశ్వరరావు వెల్లడించారు..జిల్లాలోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తప్పనిసరిగా స్కూల్ బస్సులు ఫిట్నెస్ పొందాలని.. రవాణా శాఖ ఉత్తర్వులను ఉల్లంఘించి ఫిట్నెస్ లేని వాహనాలను నడిపితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు..విద్యార్థుల విషయంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు నిర్లక్ష్య ధోరణి వీడాలన్నారు..జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్ల బస్సుల పై.. ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు...



## సద్దలోని పల్లి గ్రామంలో గ్రామ సభ.

గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 13 (మన సాక్షి గొంతుక)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో నేడు గ్రామ సభలో గ్రామానికి సంబంధించిన ఇతరత్రా అంశాల పైన మంచినీరు,పార్కింగ్,విది దీపాలు, చెత్తాచెదారం, అలాగే వానాకాలం సీజన్లో కరెంటు, డ్రైనేజీలు, వాటిపైన గ్రామ సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రాథమిక పాఠశాల టీచర్లు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ,అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బాల్య దశ నుండే విద్యను అభ్యసించాలి





స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 13, (మనసా క్షిగొంతుక) :ప్రతి ఒక్కరూ బాల్య దశ నుండే విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బడిబాట ర్యాలీని ప్రారంభించి, వన మహోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలను నాటారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రుచికరమైన నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందిస్తూ ఆటపాటలతో అంగన్వాడీ కేంద్రాలలో విద్యను అందిస్తున్నామని అన్నారు. పిల్లలను తల్లులు వెంటబెట్టుకొని అంగన్వాడి కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలతో మాట్లాడుతూ పిల్లల సామర్థ్యాన్ని పరిశీలించారు. పిల్లలకు కోరిన విధంగా ప్రత్యేకమైన ఆహారం ఎగ్ బిర్యానినీ కలెక్టర్ వడ్డించారు. అంతేగాక వారితో కలిసి కూర్చొని ఎగ్ బిర్యానీ తిని సంతోషం వ్యక్తం చేశారు పిల్లలు కూడా కేరింతలు కొడుతూ ఎగ్ బిర్యానీ తిన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.పిల్లల తల్లులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లల కొరకు వారు కోరిన విధంగా ఎగ్ బిర్యానీ వండించి పెడుతున్నామని పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇళ్లల్లో కూడా పిల్లలకి ఇంతటి రుచికరమైన ఆహారాన్ని ఇవ్వలేరని ప్రభుత్వం పిల్లల పట్ల అత్యంత శ్రద్ధ చూపి చర్యలు తీసుకుంటున్నదన్నారు. గర్భిణీ స్త్రీలకు పిల్లల తల్లులకు ఎగ్ బిర్యానీ కలెక్టర్ వడ్డించారు వారితో మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆరోగ్యం అంతమైన శిశువుకు జన్మనివ్వలన్నారు. తల్లుల ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు ఆరోగ్యంగా పుడతారని తెలియచెప్పారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కేంద్రాన్ని సందర్శించి పిల్లల్ని పలకరించారు. వారికి కావలసిన వస్తువులను అందించాలని ఉల్లాసాన్ని కలిగించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వన మహోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కను నాటారు. పూర్వ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు అక్షరబ్యాసం చేసి పలకలు చాక్ పీసులు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు స్వయంగా ఏబిసిడి లు, అఆలు దిద్దించి అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ డిఎస్ వెంకన్న, తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఎంఈఓ కొమరయ్య పిహెచ్ సి డాక్టర్ రూబీ నా, తల్లులు తదితరులు పాల్గొన్నారు.




## వాకాటి శ్రీహరి కి శుభాకాంక్షలు తెలిపిన మంద కృష్ణ మాదిగ



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 13 (మన సాక్షి గొంతుక)తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన ముదిరాజ్ ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్రంలో నూతన మంత్రివర్యులుగా బాధ్యతలు స్వీకరించిన వాకిటి శ్రీహరి ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అణగారిన కులాల నాయకులు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఉత్తమమైన పరిపాలన అందించి ప్రజలందరికీ అందుబాటులో ఉండి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు

## హైదరాబాద్ మలక్పేట్ వికలాంగుల సంక్షేమ భవన్ లో ఎన్ పి ఆర్ డి ఇండియా ప్రతినిధులు...





ఖిల్లా ఘనాపూర్ మండల్ జూన్ 13 (మన సాక్షి గొంతుక ):వికలాంగులకు ఉపకరణాల పంపిణీలో 40 శాతం నుండి జీవో ఇవ్వడం మంచి శుభపరిణామమని అలాగే ఏ రంగంలో అయినా ఉదాహరణ ఇందిరమ్మ ఇండ్లలో 5% వికలాంగులకు కేటాయిస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఉపకరణాలను అప్లికేషన్ చేసేటప్పుడు సాంకేతిక లోపం వల్ల వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యను వికలాంగుల సహకార సంస్థ డైరెక్టర్ శైలజ మేడంకీ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ దృష్టికిఈ విషయాన్ని ఎన్ పి ఆర్ డి ఇండియా జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ధైనంపల్లి మల్లికార్జున్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. మరియు అన్ ఎంప్లాయిమెంట్ నోటరీ మరియు ఇన్కమ్ సర్టిఫికెట్ల గురించి కూడా ఆలోచించి డేటు ఈ నెల 18 వరకు కాకుండా కనీసం మరో 25 రోజులు పెంచాలని కోరారు. దానికి సానుకూలంగా స్పందిస్తూ డేట్ పొడిగించే అవకాశం గురించి పునరా లోచిస్తామని డైరెక్టర్%డ% చైర్మన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జ(రిపోతుల నరసింహులు చేర్యాల మండల మహిళా అధ్యక్షురాలు అండాలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకుడు దా డీ యోగా నంద రెడ్డి

ఖిల్లా గణపూర్ మండల్ జూన్ 13 (మన సాక్షి గొంతుక):వనపర్తి జిల్లా శ్రీరంగా పూర్ మండలం తాటి పాముల గ్రామం లో ముద్ర కోళ్ల ఈశ్వర్ యాదవ్ నూతన గృహ ప్రవేశ నికి,ముగ్గురు కుమారుల పుట్టు పంచె కార్యక్రమా నికి హాజరై ఈశ్వర్ యాదవ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, ముగ్గురు చిన్నారుల ను ఆశీర్వదించిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు దాడి యోగా నంద రెడ్డి బూ జల సుధాకర్ ఆడే ము పెద్ద వెంకటయ్యలు తదితరులు పాల్గొన్నారు.




## భూభారతిచట్టం ద్వారా... రైతులకు మేలు యాదయ్య

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం

మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య

కాంగ్రెస్ తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ చట్టం 2025 తో రైతులకు మేలు

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండలం లో భూభారతి రెవెన్యూ చట్టం సదస్సు కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ తాసిల్దార్ నవత ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినమహేశ్వరం నియోజకవర్గంమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ మహేశ్వరం (పోరండ్ల గ్రామం): మరియు రావిరాల గ్రామంలో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి రెవెన్యూ చట్టం 2025 తీసుకువచ్చిందని, ఇందులో భాగంగానే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతు భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలియజేశారు. మహేశ్వరం మండలం పోరండ్ల గ్రామం లో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఈ సందర్భంగా అధికారులు పూర్తి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందని. చాలాకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భూముల సమస్యలు ఉదాహరణకు పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణంలో తప్పుగా నమోదు కావడం లాంటి సమస్యలతో పాటు మరెన్నో పరిష్కరించేందుకు నూతన చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భూమి సంబంధిత సమస్యల అర్జీలను తీసుకుని అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని . రెవిన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సభ్యులు మదిలాపురం పాండు పోరండ్ల గ్రామ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు,బుడుగు రాఘవేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు,తావేటి పాపయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పెంజార్ల యాదయ్య,మహేశ్వరం మండలం ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీ,సర్వగంటి రాజు పంచాయతి సెక్రటరీ,అల్వాల మల్లేష్ ఇంద్రము కమిటీ మెంబర్,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది,డిప్యూటీ తాసిల్దార్ నవత, ఆర్ ఐ స్వర్ణకుమారి, ,తదితరులు పాల్గొన్నారు

## రైతే రాజు విత్తనంతోనూ, భూమితోనూ ఒక్కటైన
# అన్నదాతకు చట్టబద్ధ రక్షణ, భరోసా




గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 13 (మన సాక్షి గొంతుక)రైతులు ఎదుర్కొంటున్న పత్తి విత్తనాల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా,కంపెనీలపై నియంత్రణతో పాటు రైతుల హక్కులను బలపరిచే కొత్త విత్తన చట్టం త్వరలో అమలులోకి రానుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధ్యక్షతన విత్తన పత్తి పంటకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించేందుకు, సమస్య పరిష్కారానికి అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, రైతుల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్స్, కంపెనీల ప్రతినిధులు వారి వారి అభిప్రాయాలు కమిషన్ కు వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో రైతులు శ్రమతో సాగు చేస్తున్న పత్తి పంట దేశీయంగా మాత్రమే కాకుండా చైనా వంటి దేశాలకు పోటీ ఇవ్వగల స్థాయిలో ఉందని, ఇది రాష్ట్ర గర్వకారణమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పలు పథకాలు, కొత్త విధానాలను అమలుచేస్తుండటం రైతుల సంక్షేమానికి నిదర్శనమని అన్నారు. గద్వాలలో పత్తి విత్తనాల సమస్యలు తీవ్రంగా ఉండటంతో, కమిషన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు.రైతులు పత్తి విత్తనాలు ఫెయిల్,అధిక వడ్డీ రేట్లతో అప్పుల్లో కూరుకుపోతూ ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి తీవ్రంగా బాధించేదిగా ఉందని తెలిపారు. రైతుల శాశ్వత రక్షణ కోసం కొత్త విత్తన చట్టాన్ని ప్రభుత్వం 15%-%20 రోజుల్లో తీసుకురాబోతుందని, ఇది విత్తన కంపెనీలపై నియంత్రణతో పాటు రైతుల హక్కులకు రక్షణ కల్పించనుందని చెప్పారు. గతంలో ధరణి చట్టం వల్ల భూముల సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకువచ్చిందని, ఇదే విధంగా విత్తన చట్టం కూడా రైతులకు మేలు చేసే విధంగా రూపొందించబడుతోందని తెలిపారు. వ్యవసాయ రంగంలో మహిళలకు ఎదురుపడుతున్న సమస్యలను కూడా పరిగణలోకి తీసుకుంటామని, మహిళ రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా అన్ని విధాలుగా న్యాయం చేస్తామని అన్నారు. ములుగు జిల్లాలో మొక్కజొన్న సమస్యపై కమిషన్ స్పందించి న్యాయం చేసిందని గుర్తుచేశారు. గద్వాలలో విత్తనాల నాణ్యత, సరఫరా, కంపెనీల బాధ్యతపై స్పష్టత ఉండేందుకు రైతులకు మధ్యవర్తులతో సంబంధం లేకుండా నేరుగా కంపెనీలతో సంబంధం పెట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వడ్డీ వ్యాపారం చేసే మనీ లెండర్లు లైసెన్స్తో పాటు ఆర్బీఐ నిబంధనల మేరకు వ్యవహరించాలని,లావాదేవీలపై కాలానుగుణంగా ఆడిట్ జరపాలని అధికారులను ఆదేశించారు. అన్నదాతే దేశానికి వెన్నెముక అని, రైతే రాజు అనే సత్యాన్ని గుర్తుపెట్టుకొని ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని తెలిపారు.కమిటీ సభ్యులు కెవి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, సీడ్ పత్తి విషయంలో ఆర్గనైజర్లపై రైతులకు నమ్మకం లేకపోవడం వల్ల అందరికీ నష్టం జరుగుతుందని అన్నారు.ఆర్గనైజర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచిస్తూ, త్వరలోనే కొత్త చట్టం ద్వారా ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందుబాటులోకి వస్తుందని చెప్పారు.కమిటీ సభ్యులు సునీల్ కుమార్ మాట్లాడుతూ, 2005 లో ఏర్పాటు చేసిన ఒప్పంద వ్యవసాయ చట్టం ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. రైతుకు నష్టం వాటిల్లినప్పుడు కంపెనీ భరించాల్సిన రిస్కును రైతులు భరించడం ఇబ్బందికరంగా ఏర్పడిందన్నారు. భూమి హక్కు ప్రతి ఒక్కరికి తెలుసుండాల్సిన అవసరం ఉందన్నారు.దేశంలో 60%-%70% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడగా,దానికి సంబంధించి 50కి పైగా చట్టాలు ఉన్నాయని, వాటిపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి,విత్తనం, మార్కెట్ రంగాల్లో అభివృద్ధి కోసం కొత్త చట్టాలు తీసుకొచ్చి రైతులకు మేలు చేకూరుస్తుందని తెలిపారు. ఇప్పటికే భూభారతి చట్టం అమల్లోకి వచ్చినట్లే, విత్తన చట్టం కూడా త్వరలో అమలులోకి వస్తుందని అన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల దందా బహిరంగం!

పుస్తకాలు, యూనిఫార్మ్, షూస్ పేరిట వేలాది వసూలు

తల్లిదండ్రులపై అకారణ భారం.. విద్యాశాఖ మాత్రం మూగబోయింది!



షాద్ నగర్. జూన్ 13, ప్రజా గొంతుకతమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్న తల్లిదండ్రుల ఆశలపై ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు దోపిడీ దారులను నడుపుతున్న వాస్తవం వెలుగులోకి వచ్చింది. పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కు, యూనిఫార్మ్లు, షూస్, టైలు, బెల్టులు వంటి అంశాలపై బలవంతపు కొనుగోళ్లు తప్పనిసరిగా మారాయి. స్కూల్ యాజమాన్యాల 'ఒక్కచోటే కొనాలి' హుకూమ్కు తల్లిదండ్రులు వణికిపోతున్నారు.కనీసం ప్రభుత్వ ధరలకు కూడా సరిపోని వసూళ్లతో వందల నుంచి వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంఇఒ కార్యాలయం ద్వారా గుర్తింపు పొందిన పాఠశాలలు రాష్ట్ర బోర్డు పాఠ్యాంశాల పుస్తకాలను మాత్రమే బోధించాలి. కానీ ఈ నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి.తల్లిదండ్రుల గోడులు ు అధికారులు మౌనంఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్యపుస్తకాల ధరలు ప్రభుత్వంగా రూ. 280 నుంచి 700 మధ్యే ఉంటాయి. అయితే పాఠశాలలు దాని రెట్టింపు ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్నాయి. యూనిఫార్మ్ ఖర్చు కూడా రూ. 1500 దాటుతోంది. పైగా, నోటుబుక్కు, టీషర్టు, బ్యాడ్జీలు వంటి విషయాల్లో కూడా తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారు. మౌలిక వసతులు లేకపోయినా.. ఫీజు వసూళ్లలో మాత్రం పోటీ పడుతూ దోపిడీ కొనసాగుతోంది.కాంగ్రెస్ యువజన నాయకులు మంగీలాల్ చౌహన్ దీనిపై స్పందిస్తూ ు "ఇది విద్య కాదు.. వాణిజ్యంగా మారింది. పిల్లల భవిష్యత్తు పేరిట స్కూళ్లు వ్యాపార కేంద్రాలుగా మారాయి. దీనిని తక్షణమే అరికట్టాలి" అని పేర్కొన్నారు.విక్రయాలపై ఎస్ఎఫ్ ప్రశ్నిస్తేనే అధికారులు స్పందనసాధారణ తల్లిదండ్రులు ప్రశ్నించలేరు. తమ పిల్లల్ని వేధించరేమో అన్న భయంతో నిశ్శబ్దంగా ఉంటున్నారు. ఎస్ఎఫ్, విద్యార్థి సంఘాలు లేదా రాజకీయ నాయకులు ఆందోళన చేస్తేనే అధికారులు పేరు మీద విచారణలకు వస్తున్నారు. కానీ దీని వెనుక ఉన్న పెద్ద దందా అంతేలా కొనసాగుతూనే ఉంది.తల్లిదండ్రుల విజ్ఞప్తి ు అధికారుల జోక్యం అవసరంఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు, ఎంఇఒలు రంగంలోకి దిగాలి. విద్యను వ్యాపారంగా మలుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## తిరుమల శ్రీవారి ఆశీస్సులతో అభివృద్ధిపథంలో శ్రీకాంత్ గౌడ్

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ కుటుంబం

పుట్టినరోజు సందర్భంగా తిరుపతికి ప్రయాణం ఎమ్మెల్యే ఆకాంక్ష

తిరుపతి, జూన్ 13 (మన సాక్షి గొంతుక:రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని శుక్రవారం నాడు దర్శించుకున్నారు. శ్రీకాంత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా స్వామివారి దివ్య దర్శనం పొందడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ "తిరుమల శ్రీవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ మనపై ఉండాలి. శ్రీకాంత్ గౌడ్ ఒక యువ నాయకుడిగా మంచి ప్రజాదరణ పొందుతున్నాడు. ఆయన రాజకీయంగా మరింత ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అని అన్నారు.శ్రీకాంత్ గౌడ్ కూడా తన భావోద్వేగాలను పంచుకుంటూ "పవిత్రమైన ఈ తిరుమల క్షేత్రంలో పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించడం నాకు జీవితాంతం గుర్తుండిపోయే ఘట్టం. ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్ గౌడ్, రవీందర్ రెడ్డి, ఎం. బోజి రెడ్డి, అనేగౌని శ్రీధర్ గౌడ్, చంద్రన్ గుట్ట శ్రీనివాస్, ఎం. ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జులై 7 ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పిఎంఎస్ఎఫ్ కార్యకర్తల సమావేశం

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు 13.6. 2025. రంగారెడ్డి జిల్లా మహేశ్వర మండల కేంద్రంలో రఘుపతి కాంప్లెక్స్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ . అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండలం ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణం జెండా గజ్జల నిర్మాణం పూర్తిచేయడం జులై 7న ఎమ్మార్పీఎస్31 ఆవిర్భావ దినోత్సవాల వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారుఅలాగే మన ఉద్యమానికి సహకరించిన గ్రామాల్లో ఉన్న అన్ని కుల పెద్దలను పార్టీల కతీతంగా ఆహ్వానించి సత్కరించడం చేయాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ మాజీ అధ్యక్షులు జంగన్న మాదిగ శేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ మండల ఉపాధ్యక్షులు మల్లేష్ మాదిగ ఎర్ర రాజు మాదిగ రాములు మాదిగ స్వర్ణ గంటి ఆకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

మన సాక్షి
గొంతుక
శనివారం14
జూన్2025

# విద్యా అభ్యుదయమే లక్ష్యంగా విశాల శ్రవణ్ రెడ్డి

**పాఠ్య పుస్తకాలు, యూనిఫార్ముల పంపిణీ ఎ అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ**



కేశంపేట, జూన్ 13 (మన సాక్షి గొంతుక:సమాజ అభివృద్ధికి మూలస్తంభం విద్యేనని పేర్కొంటూ, విద్యార్థుల ఉజ్జ్వల భవితకై ప్రతి ఒక్కరు సహకరించాలని మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫార్ములు ఉచితంగా అందజేశారు. పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించగా, చిన్నారుల నవ్వులు, తల్లిదండ్రుల ఉత్సాహం, ఉపాధ్యాయుల హర్షం హరివిల్లులా పరుచుకుంది. ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ "చదువు అనేది చిన్నారి హక్కు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు ఎంతో ప్రతిభ ఉన్నా, వనరుల కొరత వల్ల వెనుక పడిపోతున్నారు. అలాంటి విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫార్ములు అందించడం ద్వారా కొంత భారం తీయగలిగినందుకు సంతృప్తిగా ఉంది," అన్నారు. ఇటీవలి కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక మార్పులు వస్తున్నాయని అభిప్రాయపడ్డ ఆయన, ఉపాధ్యాయుల త్యాగాన్ని గుర్తించి, ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. "రాజకీయ నాయకులు పదవిలో ఉన్నప్పుడే కాక, సమాజానికి నిరంతరం తోడుగా నిలవాలి. నిస్వార్థంగా సేవ చేయాలంటే అదే నిజమైన సేవా ధర్మం" అని విశాల శ్రవణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏంఈఓ చంద్ర శేఖర్, ఎంపిడిఓ ఇంచార్జి కిష్టయ్య, క్లస్టర్ హెడ్‌మాస్టర్లు విద్యావతి, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు సీతారామ్, అపర్ణ, స్వప్న, లోకేశ్వరి, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, స్థానిక నాయకులు కర్ణాకర్ రెడ్డి, అనసూయ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దివ్య సింగ్, గ్రామ కార్యదర్శి విద్యావతి, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యాసంరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. చివరగా, విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తపరుచుకుంటూ విశాల శ్రవణ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అమాయక హిందువులపై బనాయించిన అక్రమ కేసులను ఖండిస్తున్నాం

**బాధిత కుటుంబాలకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది - శ్రీరాములు అందెల**



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని లక్ష్మీగూడా ప్రాంతంలో బక్రీద్ మరుసటి రోజు ఆదివారం నాడు రాత్రి సమయంలో గోమాత కళేబరాలను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని అడ్డుకున్న సంఘటనకు సంబంధించి, మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి లో నివసిస్తున్న అమాయక హిందువులపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి, వారిని చంచలగూడ జైలుకు రిమాండ్‌కు పంపిన నేపథ్యంలో ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు , జల్ పల్లి గ్రామంలో బాధితుల కుటుంబాలను పరామర్శించేందుకు నివాసానికి వెళ్లి అరెస్ట్ అయిన హిందూ యువకుల కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యాన్ని అందించారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, న్యాయపరమైన సహాయంతోపాటు భారతీయ జనతా పార్టీ వెంట నిలుస్తుందని హామీ ఇచ్చారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుని వత్తిడి చర్యలు కొనసాగితే, కాషాయ దళం మౌనంగా ఉండదని, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని పోలీస్ శాఖను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మనోజ్, బిజెపి సీనియర్ నాయకులు గౌరిగే మల్లేష్, శాంత కుమార్, నర్సింగ్ గౌడ్, సంతోష్, గౌరిగే శ్రీకాంత్, శివ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, షేర్ సింగ్, హరికృష్ణ, శివ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శృంగేరి శారద పీఠం శంకరమఠం హోమంలో పాల్గొన్న సురేఖ భాస్కర్ రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గ రామకృష్ణ పురం డివిజన్ అల్కాపురి కాలనీ లోని లిశ్రీశ్రీశ్రీ శృంగేరి శారదా పీఠం శంకరమఠం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన హోమంలో పాల్గొన్న రామకృష్ణ పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి మరియు యువజన నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి ధర్మాధికారి శ్రీనివాస్ శర్మ అర్చకులు సుధాకర్ శర్మ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ప్రవేట్ స్కూల్స్ కు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగా రెడ్డి జిల్లా: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో ప్రవేట్ పాఠశాలలో జరుగుతున్న అధిక ఫీజు దోపిడిని అరికట్టాలంటూ బాలాపూర్ ఎంఈఓ కృష్ణకు వినతి పత్రం అందజేసిన బీజెపి నేతలు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్,లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, శ్రీ చైతన్య స్కూల్,గాయత్రి స్కూల్,లాంటి అనేక ప్రైవేట్ పాఠశాల లో దోపిడి కొనసాగుతుందని బీజేపీ బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి తెలిపారు. ప్రవేట్ పాఠశాలలకు అడ్డు అదుపు లేకుండా ఇష్టం వచ్చినట్టు పేద ప్రజల దోచుక తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం తో పుట్టగొడుగుల ప్రవేట్ స్కూల్ పుట్టుక వస్తున్నాయని అధికారులకు ఫిర్యాదులు వచ్చిన చూసి చూడనట్టు ఇస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనను విరుద్ధంగా వైన్స్ పక్కన ఓ ప్రైవేటు పాఠశాల వెలిసిందని దీని పై చర్యలు తీసుకోవాలని అనేక సార్లు ఫిర్యాదు చేసిన అధికారు లు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నోటీసుల పేరు తో కాలయాపన చేస్తున్నారు తప్ప చర్యలు ఎక్కడ తీసుకోవడం లేదని అన్నారు. బాలాపూర్ మండలం లో ఒక వర్గానికి చెందిన వ్యక్తులు పాఠశాలల వద్ద హిందూ అమ్మాయిని టార్గెట్స్ గా చేసుకొని వేధింపులకు గురి చేస్తున్నారని వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం బీజేపీ సీనియర్ నాయకులు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్ నవారు శ్రీనివాస్ రెడ్డి వరికుప్పల వెంకటేష్ బ్యాంకు డైరెక్టర్ కళ్లెం లక్ష్మారెడ్డి మంగపతి నాయక్ అంతడుపుల మహేందర్ క్యారగారి అరవింద్ స్వీకృత్ రెడ్డి తోట రవీందర్ రెడ్డి బంగారు సుమన్ చైతన్య శివారెడ్డి కిరణ్ రాజ్ ప్రవీణ్ గౌడ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలతోనే ఇరు వర్గాల మధ్య ఘర్షణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొన్నె గ్రామంలో కుర్రం కిష్టయ్య, మరియు కుర్రం నరసింహులు, ఇద్దరూ సొంత అన్నదమ్ములు. ఇద్దరికీ భూమి సమస్యలు ఉన్నాయి, నిన్న సాయంత్రం అంటే 12-06-25న వ్యవసాయ పొలాల్లో నరసింహులు కుమారుడు గణేష్ కిష్టయ్య మరియు అతని కుమారుడు భాస్కర్ తో గొడవ పడ్డారు. వారు తమ ఇంటికి వచ్చిన తర్వాత, కుర్రం నరసింహులు, అతని భార్య అంజమ్మ మరియు అతని కుమారుడు గణేష్ తమ మనస్సులో పగ పెంచుకుని కుర్రం కిష్టయ్య ఇంటికి వెళ్లి కిష్టయ్య కుటుంబంతో గొడవపడి వారిని చేతులతో కొట్టారు. ఆ సమయంలో గణేష్ కిష్టయ్య మరియు అతని కుమారుడు భాస్కర్ పై కత్తితో దాడి చేశాడు. ఆ దాడిలో కిష్టయ్య మరియు అతని కుమారుడు భాస్కర్ తీవ్రంగా గాయపడ్డారు మరియు వారిని చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు, భాస్కర్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని బచ్చన్నపేట ఎస్సై హమీద్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక...



మన సాక్షి గొంతుక/ తోరూర్ జూన్ 13.మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక ఇవ్వడం జరుగుతుందని తొర్రూర్ తహసిల్దార్ జి. శ్రీనివాస్ తెలిపారు. అందుకుగాను లబ్ధిదారులు తమ ఇంటి యొక్క సాంక్షన్ ప్రొసీడింగ్ కాపీ, హౌసింగ్ ఏఈ నివేదిక జతపరచవలసి ఉంటుంది. అనంతరం తహశీల్దార్ కార్యాలయం నుండి ఇసుక రవాణా కొరకు కూపన్లు ఇవ్వడం జరుగుతుంది, కావున ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అందరు కూడా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఉన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి ప్రభుత్వ బడులలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయుని శాంతి అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వర్తి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని ఆధ్వర్యంలో విద్యార్థులతో సామూహిక అక్షర అభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ, ఉపాధ్యాయులు పద్మ, యాదగిరి, ఏఏపిసి మంగ, సంతోష, విజయలక్ష్మి, అంగన్వాడీలు, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# జడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రింటర్ ను బహుకరించిన పూర్వ విద్యార్థి బైరి శ్రీనివాస్

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి జడ్పీ ఉన్నత పాఠశాలకు2004-05 పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థి బైరి శ్రీనివాస్ హెచ్పీ ప్రింటర్ ను బహూకరించడం జరిగింది. అలాగే 2025 సం? పదవ తరగతిలో పాఠశాల ప్రథమస్థాయిలోనిలిచిన అంబాల స్పందనకు నగదు బహుమతి 1500రూపాయలు,ద్వితీయస్థాయి పొందిన తాళ్ళపెళ్ళి సౌజన్యకు1001- నగదు బహుమతి అందించడంజరిగింది. నగదు బహుమతులు మరియు ప్రింటర్ ను బహూకరించినబైరి శ్రీనివాస్ కి మరియు 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందరికిపేరు పేరున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నాగారాణి మరియు ఉపాధ్యాయబృందం కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. సమావేశంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,మృణాళిని,విజయ,శ్రీనివాస్,సుభాష్,హన్మంతరావు,ఉమాదేవి,వసంత, క్షేతి,శ్యామ్‌సుందర్,పూర్వ విద్యార్థులు నరేష్,కనకరాజు,నర్సింహులు,సి. హెచ్ రాజు,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు
# దేశంలో మేకిన్ ఇండియా స్వచ్ఛభారత్



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో మహేశ్వరం మండల అధ్యక్షులు టి యాదిష్ అధ్యక్షతన మండల కార్యశాల 13 జూన్ 25 శుక్రవారం రోజున పెద్దపులి నాగారం గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కన్వీనర్ బిజెపి మండల మహేశ్వరం ఇంచార్జ్ బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ... భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి అయినందున దేశంలో మేకింగ్ ఇండియా స్వచ్ఛభారత్ రైతులకు పేదలకు గ్రామపంచాయతీ లకు నిధులు అందించడమే కాకుండా మన భారతదేశాన్ని ప్రపంచ అగ్రదేశాలలోనే జిడిపి 11వ స్థానం నుంచి 4వ స్థానానికి తేవడం జరిగింది మరో రెండు మూడు సంవత్సరాలలో అగ్రరాజంగా మన భారతదేశం అంటూ రైతులకు ఎరువులు ఈ కార్యక్రమంలో భాగంగా.. ముక్క నరసింహ రెడ్డి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, పాపయ్య గౌడ్ బిజే కెఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే జంగయ్య యాదవ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎం సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, అనంతయ్య గౌడ్ బిజెపి చేవెళ్ల సహా కన్వీనర్, యాదయ్య గౌడ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మాధవాచారి బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబర్, కుండే వెంకటేష్ బీజేవైఎం పార్లమెంట్ కన్వీనర్, కుండే కుమార్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, సుదర్శన్ యాదవ్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, దేశ నాయక్ రాష్ట్ర నాయకులు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సామాన్య ప్రజలకు మేలు...




మనసాక్షి గొంతుక /తొర్రూరు జూన్ 13.కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల ను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. గత ఎమ్మెల్యే హయాంలో మంత్రి అయి ఉండి కూడా నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలను విస్మరించారని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అలా జరగకుండా ఉండాలని దృఢ సంకల్పంతో ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇల్లు అందించాలని సదుద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని ఈ పథకం ద్వారా ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇల్లు అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కూడు గూడు గుడ్డ ప్రతి మనిషికి అందించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మొదటి విడతగా కొంతమందికి ఇండ్ల మంజూరు అయ్యాయని... మరి కొంతమందిని ఎంపిక చేసి రెండవ విడతలో మంజూరు చేయడానికి ప్రభుత్వం ప్రతిన బూనిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నల్లూరి రామలింగం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నోట్ బుక్స్ బ్యాగులు పంపిణీ చేసిన శివగల లావణ్య జగన్

మంఖల్ ప్రైమరీ స్కూల్లో నోట్ బుక్స్ బ్యాగులు పంపిణీ

మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం జనరల్ సెక్రెటరీ శివగల లావణ్య జగన్





మన సాక్షి గొంతుక
ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మంకల్ గ్రామంలో.. ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్లో బిఆర్ఎస్పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళ విభాగం జనరల్ సెక్రటరీ శివగల లావణ్య జగన్ విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్కులు మరియు బ్యాగులు పంపిణీ చేసిన అనంతరం చిన్నారులతో అక్షరాలు రాయించడం మరియు తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ప్రభుత్వం చే నియమించబడ్డ మంచి టీచర్లతో విద్య బోధన అందించడం జరుగుతుంది కాబట్టి మీ పిల్లలని తప్పనిసరి స్కూలుకు పంపాల్సిందిగా శివగల లావణ్య జగన్ తల్లిదండ్రులకు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు టీచర్లు పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బొడ్డుపెల్లి చంద్రశేఖర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పాఠశాల ప్రారంభ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పెద్దవూర మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మరియు పులిచర్ల గ్రామంలో ఉన్న జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో విద్యాసంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి చంద్రశేఖర్ పాల్గొని, విద్యార్థులకు స్వయంగా పాఠ్యపుస్తకాలను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలు సామాన్యుల భవిష్యత్తుకు వేదికలు అని చంద్రశేఖర్ గారు స్పష్టంగా పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా సమాజ మార్పుకు పాలుపంచుకోవాలి అన్న సందేశం ఇచ్చారు. ఉపాధ్యాయులు పిల్లల జీవితాల్లో మార్పును తీసుకొచ్చే మార్గదర్శకులు అని కొనియాడారు. చదువు ద్వారా పిల్లలు జీవితాల్లో వెలుగు చూపే దీపాలవుతారు అన్న ఉద్ఘాటన చేశారు. విద్య ఒక సమాజాన్ని గట్టిగా నిలబెడుతుంది. పిల్లలకు సమానమైన అవకాశాలు కల్పించాలి అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధన మాత్రమే కాదు జీవితానికి అవసరమైన విలువలు కూడా అందిస్తారు అని గుర్తు చేశారు. చంద్రశేఖర్ ఉద్ఘాటనచదువు అనేది సామాజిక సమానత్వానికి బలమైన ఆయుధం. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి చిన్నారి మన సమాజ భవిష్యత్తుకు వెలుగు చూపే కాంతికిరణం. మనం అందరం కలిసొచ్చి ఈ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు మన గర్వకారణం కావాలి. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించగా, గ్రామస్థాయి ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా ప్రభుత్వాలు ప్రోత్సహించాలని ఆయన అన్నారు.

# మల్యాల పోలీస్ స్టేషన్ లో కేటీఆర్ పై పిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



మన సాక్షి గొంతుక/మల్యాల
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఇష్టమొచ్చినట్లు బూతులు మాట్లాడి ఒక చేతకాని ముఖ్యమంత్రి అని చిల్లర గాడు అని రాష్ట్రాన్ని నడిపే సత్తా లేనివాడు అని ఇష్టం వచ్చినట్లు నోటికి ఎంత వస్తే అంత ఒక అధికార పార్టీ అని కూడా చూడకుండా తాను అసమర్థతో మాట్లాడినందుకు మల్యాల పోలీస్టేషన్లో ఈరోజు పిటిషన్ ఇవ్వడం జరిగింది వెంటనే తన వ్యాఖ్యానాలు వ్యాఖ్యానాలు వెనకకు తీసుకోవాలని లేదంటే అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మల్యాల మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఫాక్స్ డైరెక్టర్ సంత ప్రకాష్ రెడ్డి, కోరెపు వెంకటేష్, తీపి రెడ్డి కిషన్ రెడ్డి, కొత్తకొండ శ్రీనివాస్, ఏలేటి కిట్టి రెడ్డి, మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,



# అంగన్‌వాడీ స్కూల్ లో అక్షర అభ్యాసం

మన సాక్షి గొంతుక డెస్క్ ఖమ్మం జిల్లాలో 18వ డివిజన్ నందు అంగన్‌వాడీ స్కూల్ నందు బడిబాట మరియు అక్షర అభ్యాసం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా 18 వ డివిజన్ కార్పొరేటర్ మందడుపు లక్ష్మీ మనోహర్,మరియు డివిజన్ నాయకులు అదే విధంగా మహిళలు, ముస్తఫా నగర్ సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్.విజయ లక్ష్మి,అంగన్‌వాడీ టీచర్లు సిహెచ్.పద్మ, బి.ధనలక్ష్మి, జి కృష్ణవేణి మరియు ఆశ విజయ పాల్గొనడం జరిగింది.












# షాద్‌నగర్‌లో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

షాద్‌నగర్: జూన్ 13(మన సాక్షి గొంతుక )ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన ఆంధ్రజ్యోతి విలేకరి సంజయ్‌ను ఆయన నివాసంలో స్వయంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి, ఆయన్ను ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే, గతంలో విమర్శక పరిస్థితుల్లో చికిత్స పొందుతున్న మాజీ ఎంపీటీసి దేవి అన్న నాయక్‌ను శివరాం నాయక్ ఆసుపత్రిలో పరామర్శించి, కుటుంబ సభ్యులకు సాంత్వన చెప్పారు. రియల్ ఎస్టేట్ షాద్‌నగర్ అధ్యక్షుడు రాజు గౌడ్‌ను కూడా కలిసి ఆరోగ్య పరిస్థితిపై తెలుసుకొని వైద్యుల సూచనలను పాటిస్తూ త్వరగా కోలుకోవాలని అభిలషించారు. ఇక సిటీ కేబుల్ ప్రతినిధి రాకేష్ తండ్రి అకాల మరణం పట్ల ఆయన ఇంటికి వెళ్లి సంతాపం తెలిపారు. విజయనగర్ కాలనీలో నివసిస్తున్న చెన్నారెడ్డి తల్లి మరణం పట్ల కూడా ఎమ్మెల్సీ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శ తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ఈశ్వర్ రాజు, బీఎస్ సుధీర్, రఘునాథ్ యాదవ్, నరేష్, దినేష్ సాగర్, అజ్జు, అషు భూమ్, సుధీర్, మధు రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఫలించిన ట్రైబల్ జర్నలిస్టులా కృషి

ట్రైబల్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

సర్క్యులర్ జారీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి

మన సాక్షి గొంతుక/హనుమకొండ జిల్లా జూన్ 13 న్యూస్ హన్మకొండ జిల్లాలో పనిచేస్తున్న ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు వివిధ పత్రికలలో, చానల్స్ లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి బుధవారం సర్క్యులర్ జారీ చేశారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ,హన్మకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రయివేట్ పాఠశాల లో 50% రాయితీ ఇవ్వాలని కోరుతూ సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం స్పందించిన డిఇఓ వాసంతి గారు సర్క్యులర్ జారీ ఆదేశాలు చేశారు. ఈరోజు సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ సమాజం లో బాధ్యతయుతంగా పని చేస్తున్నా జర్నలిస్ట్ ల పిల్లలకు రాష్ట్ర వ్యాప్తంగా రాయితీ కల్పించే దిశగా ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ కృషి చేస్తున్నదని అన్నారు. హన్మకొండ జిల్లా జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించిన, డీఈవో వాసంతికి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి భానోత్ భాస్కర్ నాయక్, జిల్లా నాయకులు లావుడియా రాజు నాయక్ ,హన్మకొండ జిల్లా అధ్యక్షులు గూగులోతు హుస్సేన్, హైదరాబాద్ అధ్యక్షులు రామ్ కుమార్, , అజ్మీర వెంకట్ లకావత్ సుమన్ నాయక్ భూక్య మోహన్ నాయక్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.